
# 3. తీర్పు

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- పై బొమ్మను చూడండి. ఏమి కనిపిస్తున్నది?
- పై బొమ్మలో పెద్ద గీత ఉంది కదా! దానిని తుడుపకుండా చిన్న గీతగా ఎలా మారుస్తారో ఊహించి చెప్పండి.
- బొమ్మలో కనిపిస్తున్న చాపను తొక్కకుండా పిల్లవాడు అవతలివైపు ఉన్న బొమ్మను ఎలా అందుకుంటాడో ఊహించి చెప్పండి.



**విద్యార్థులకు సూచనలు**

- పాఠంలోని బొమ్మలు చూడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

శ్రీకృష్ణదేవరాయల వారి తోటలో బూడిద గుమ్మడికాయలు కాశాయి. కాసిన కాయలన్నిటినీ ఎవరో దొంగిలిస్తున్నారు. ఈ దొంగతనం సంగతి రాయలవారి దాకా వెళ్ళింది.

భటులు గుమ్మడికాయల దొంగ ఎవరో తెలుసుకోలేకపోయారు. తోటలో కాపలాకాస్తున్న వీరయ్య, మల్లయ్య, లింగయ్యల మీద అనుమానం వచ్చింది. వారిని నేరుగా రాయలవారి ఆస్థానానికి తీసుకొని వెళ్ళారు. ఆ కొలువులో 'వికటకవి' తెనాలి రామకృష్ణుడు కూడా ఉన్నాడు. రాయలవారు ఈ సమస్యను వికటకవికి అప్పచెప్పాడు.




SCERT TELANGANA

రామకృష్ణుడు ఆ ముగ్గురిని పిలిచాడు. మంత్రించి ఇచ్చానని చెప్పి ఒక్కొక్కరికి ఒక్కొక్క పుల్ల ఇచ్చాడు.

ఎవరు దొంగతనం చేస్తే వారికిచ్చిన పుల్ల మరుసటి రోజుకు ఒక అంగుళం పెరుగుతుందని చెప్పాడు. జాగ్రత్తగా మరునాడు ఆ పుల్లలను తీసుకొని రమ్మని చెప్పాడు.

ముగ్గురు ఇళ్ళకు వెళ్ళారు. మల్లయ్య తనకిచ్చిన పుల్ల ఎక్కడ పెరుగుతుందో అని భయపడి ఒక అంగుళం తుంచాడు.

ముగ్గురూ తమకిచ్చిన పుల్లలు తీసుకొని ఆస్థానానికి వచ్చారు. ఇద్దరి పుల్లలు అలాగే ఉన్నాయి. ఒకరి పుల్ల విరిచి ఉండడం రామకృష్ణుడు గమనించాడు. దొంగ దొరికిపోయాడు. అతడు తాను ఎలా దొరికిపోయిందీ తెలుసుకున్నాడు. సిగ్గుపడ్డాడు. క్షమాపణ వేడుకున్నాడు. రాయలవారు అతనిని మందలించి వదలివేశాడు.



SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన


## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) "తీర్పు" కథను సొంతమాటల్లో చెప్పండి.



ఆ) తెనాలి రామకృష్ణుడు పుల్ల ఇచ్చి దొంగను కనిపెట్టాడు కదా! మీరైతే ఎలా కనిపెడతారో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. ఒత్తు అక్షరాన్ని గుర్తించి 'గుర్తు'ను ☐ లో రాయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
|  | - | కుక్క | - | క్క | - | 'క' ఒత్తు | ☐ |
|  | - | మగ్గం | - | గ్గ | - | 'గ' ఒత్తు | ☐ |
|  | - | పుచ్చకాయ | - | చ్చ | - | 'చ' ఒత్తు | ☐ |
|  | - | సజ్జ | - | జ్జ | - | 'జ' ఒత్తు | ☐ |
|  | - | గుట్ట | - | ట్ట | - | 'ట' ఒత్తు | ☐ |
|  | - | ఆలుగడ్డ | - | డ్డ | - | 'డ' ఒత్తు | ☐ |
|  | - | మెత్త | - | త్త | - | 'త' ఒత్తు | ☐ |

SCERT TELANGANA

| | | | | |
|---|---|---|---|---|
|  | - అద్దం | - ద్ద | - ‘ ద ’ ఒత్తు | |
|  | - సున్న | - న్న | - ‘ న ’ ఒత్తు | |
|  | - కప్ప | - ప్ప | - ‘ ప ’ ఒత్తు | |
|  | - డబ్బా | - బ్బా | - ‘ బ ’ ఒత్తు | |
|  | - అమ్మ | - మ్మ | - ‘ మ ’ ఒత్తు | |
|  | - నుయ్యి | - య్యి | - ‘ య ’ ఒత్తు | |
|  | - తొర్ర | - ర్ర | - ‘ ర ’ ఒత్తు | |
|  | - పిల్లి | - ల్లి | - ‘ ల ’ ఒత్తు | |
|  | - కవ్వం | - వ్వ | - ‘ వ ’ ఒత్తు | |
|  | - బస్సు | - స్సు | - ‘ స ’ ఒత్తు | |
|  | - పెళ్ళి | - ళ్ళి | - ‘ ళ ’ ఒత్తు | |

SCERT TELANGANA

**ఆ) కింది పదాలను చదువండి. గులాబి రంగులోని అక్షరాన్ని స్పష్టంగా పలుకండి.**

| | | |
|---|---|---|
| అక్క | అత్త | అయ్య |
| మొగ్గ | గద్ద | అర్ర |
| మచ్చ | అన్న | పిల్ల |
| ఒజ్జ | దొప్ప | అవ్వ |
| అట్ట | దెబ్బ | లెస్స |
| బిడ్డ | బొమ్మ | కళ్ళ |

పై పదాలలోని గులాబిరంగు అక్షరాలు చూడండి. ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా వచ్చింది కదా! ఇలాంటి అక్షరాలను 'ద్విత్వాక్షరాలు' అంటారు.

**ఇ) కింది వాక్యాలను చదువండి. ఒత్తు పదాల కింద గీత గీయండి.**

1) పెద్దల మాట చద్ది మూట.

2) పొద్దున్నే నిద్దుర లేవాలి.

3) అమ్మానాన్నలు దేవుళ్ళతో సమానం.

4) తడి, పొడి చెత్తను వేరు వేరు బుట్టలలో వెయ్యాలి.

5) ఇతరులతో గిల్లికజ్జాలు పెట్టుకోవద్దు.

6) నేటి చిట్టి మొక్క – రేపటి పెద్ద చెట్టు.

7) అందరు మెచ్చే పనులు చెయ్యాలి.

8) వట్టి గొప్పలు చెప్పకూడదు.


SCERT TELANGANA


ఈ) కింది బొమ్మలను చూడండి. పేర్లు చదువండి. గులాబి రంగు అక్షరాన్ని విడిగా పలుకండి. కింది పదాలలో ఒక హల్లుకు వేరే హల్లు ఒత్తుగా వచ్చింది. వీటిని 'సంయుక్తాక్షరాలు' అంటారు.


జట్క - ట్క


దుర్గ - ర్గ


కుర్చీ - ర్చీ


దర్జీ - ర్జీ


డాక్టరు - క్ట


కార్డు - ర్డు


బస్తా - స్తా


గార్దభం - ర్ద


రాట్నం - ట్న


దర్పణం - ర్ప


బల్బు - ల్బు


చార్మినారు - ర్మి


ముత్యం - త్య


చక్రం - క్ర


ఇడ్లీలు - డ్లీ


స్వాగతం - స్వా

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఉ) కింది పదాలను స్పష్టంగా చదువండి. సంయుక్తాక్షరాలను గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| అర్క | రక్తం | నిర్మల | అర్హత |
| గూర్ఖా | పార్థుడు | కార్యం | ప్రయత్నం |
| మార్గం | మర్దనం | క్రమం | అభ్యర్థన |
| దుర్ఘటన | కట్నం | పొట్లం | ప్రభుత్వం |
| అర్చన | సర్పం | పర్వం | వాత్సల్యం |
| గర్జన | సత్ఫలం | స్పర్శ | ప్రోత్సాహం |
| తీర్పు | అక్బరు | వర్షం | చక్రం |
| కోర్టు | సందర్భం | సంవత్సరం | విశ్వం |

ఊ) కింది జిల్లాల పేర్లు చదువండి. ద్విత్వ, సంయుక్తాక్షరాలను గుర్తించండి. వాటిని కింది పట్టికలో రాయండి.

నాగర్‌కర్నూల్    పెద్దపల్లి    జగిత్యాల    సిద్ధిపేట    సంగారెడ్డి

వనపర్తి    నల్లగొండ    నిర్మల్    ఖమ్మం    హైద్రాబాద్

మేడ్చల్    మంచిర్యాల    సూర్యాపేట    భద్రాద్రి కొత్తగూడెం

జయశంకర్ భూపాలపల్లి    రాజన్నసిరిసిల్ల    వనపర్తి    కుమరంభీంఆసిఫాబాద్

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|
| | |

SCERT TELANGANA

## III సొంతంగా రాయడం

అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి.

 ____________

12 ____________

 ____________

 ____________

 ____________

 ____________

 ____________

 ____________


 ____________

 ____________

 ____________

 ____________

 ____________

 ____________

 ____________

 ____________

SCERT TELANGANA

ఆ) మీ అమ్మ, నాన్న, బంధువుల పేర్లు రాయండి.

అమ్మ పేరు ______________________ , నాన్న పేరు ______________________

అమ్మమ్మ పేరు ______________________ , తాతయ్య పేరు ______________________

నాయనమ్మ పేరు ______________________ , తాతయ్య పేరు ______________________

చిన్నమ్మ పేరు ______________________ , పెద్దమ్మ పేరు ______________________

మేనత్త పేరు ______________________ , అన్నయ్య పేరు ______________________

ఇ) మీ ఇంటిలోని వస్తువుల పేర్లు రాయండి.

______________ ______________ ______________ ______________ ______________

______________ ______________ ______________ ______________ ______________

______________ ______________ ______________ ______________ ______________

______________ ______________ ______________ ______________ ______________

______________ ______________ ______________ ______________ ______________

ఈ) మీ తరగతిలోని వారి పేర్లు రాయండి.

__________________ __________________ __________________ __________________

__________________ __________________ __________________ __________________


SCERT TELANGANA

ఉ) కింది బొమ్మను చూడండి. దీని ఆధారంగా పదాలను రాయండి.



SCERT TELANGANA

ఊ) కింది బొమ్మను చూడండి. దీని ఆధారంగా వాక్యాలను రాయండి.



SCERT TELANGANA

ఋ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) భటులకు అనుమానం ఎవరిపై వచ్చింది? ఎందుకు వచ్చింది?

2) తెనాలి రామకృష్ణుడు సమస్యను విని ఏం చేశాడు?


3) దొంగ ఎలా దొరికిపోయాడు? రాయలు ఏం చేశాడు?

## IV సృజనాత్మకత

అ) తీర్పు పాఠాన్ని నాటకీకరణ చేయండి.

## V పదజాలం

అ) ఆలుగడ్డలతో చేసే వంటల పేర్లు ' ' లో రాయండి.




ఆ) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని రాయండి.

1) దొండకాయలు అంగుళమంత ఉంటాయి. ____________________

2) రాజు ఆస్థానంలో మంత్రులు ఉంటారు. ____________________

3) ఇతరుల మీద చాడీలు చెప్పినందుకు మా పెద్దలు మందలించారు.

____________________

4) ఆ దారి వెంట నేరుగా వెళితే గుడి వస్తుంది. ____________________

SCERT TELANGANA

ఇ) కింది పదాల వరుసలో ఒక పదం వేరుగా ఉన్నది దానిని గుర్తించండి.

1) హైదరాబాద్, ఢిల్లీ, న్యూయార్క్, చెన్నై

2) నల్లగ, పచ్చగ, ఎర్రగ, తియ్యగ

3) హల్వ, లడ్డు, సమోస, రసగుల్ల

4) టమాట, బత్తాయి, బొప్పాయి, దానిమ్మ

5) గజ్జెలు, పాపిటబిళ్ళ, ఒడ్డాణం, గౌను

ఈ) కింద ఇచ్చిన పదాల వరుసలో తరువాత వచ్చే పదాన్ని ఊహించి రాయండి.

1) విత్తనం, మొక్క, మొగ్గ, ______________

2) బస్టాండు, బస్సు, టికెట్టు, ______________

3) పాలు, పెరుగు, వెన్న, ______________

4) మార్కెట్, కూరగాయలు, వంట, ______________

## VI భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది పదాలు చదువండి. ద్విత్వాక్షరానికి '◯' చుట్టండి సంయుక్తాక్షరానికి కింద గీత గీయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) | పిట్ట | 2) | ఉర్దూ | 3) | పండ్లు | 4) | నాన్న |
| 5) | మిత్రుడు | 6) | సిగ్గు | 7) | బొమ్మ | 8) | తల్లి |
| 9) | మక్కలు | 10) | ఇష్టం | 11) | మామయ్య | 12) | పచ్చడి |

ఆ) కింది పేరాను చదివి, పట్టిక పూరించండి.

పైడిమర్రి వేంకట సుబ్బారావు ప్రతిజ్ఞరాశాడు. 1963లో ఆనాటి ప్రభుత్వం ప్రతిజ్ఞను అధికారికంగా పాఠ్యపుస్తకాలలో చేర్చింది. ప్రతిరోజు ప్రార్థనలో విద్యార్థులు చదివేలా ఉత్తర్వులు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కేంద్రప్రభుత్వం ప్రతిజ్ఞను భారతీయ భాషలలోకి అనువాదం చేయించింది. జనగణమన, వందేమాతరంలాగ ప్రతిజ్ఞకు కూడా అంత గుర్తింపు వచ్చింది.

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|
| | |

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

ఏదైనా ఒక తెలుగు వార్తా పత్రికను తీసుకోండి. మొదటి పేజీలోని శీర్షికలను ఒక పేజీలో రాసి, దానిలోని ద్విత్వ, సంయుక్త పదాలను పట్టికలో రాయండి. ప్రదర్శించండి.

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | తీర్పు కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | పాఠం చదివి ఇచ్చిన పదాలను ఖాళీలలో పూరించగలను. | ఔను / కాదు |
| 3) | ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 4) | పాఠాన్ని నాటకీకరణ చేయగలను. | ఔను / కాదు |
| 5) | బొమ్మలు చూసి పదాలు, వాక్యాలు రాయగలను. | ఔను / కాదు |
| 6) | ద్విత్వ, సంయుక్తాక్షర పదాలు గుర్తించి రాయగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA

### మంచి మాట

మనలోని శక్తియుక్తుల్ని మనం సమర్థంగా వెలికి తీయగలిగితే ఎంతటి పెద్ద అవరోధమైనా మన అభివృద్ధిని ఆపలేదు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 4. కాళేశ్వరం

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



SCERT TELANGANA

**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- బొమ్మలో ఏమేమి కనపడుతున్నాయి?
- ఇవి ఎక్కడ ఉన్నాయి?
- మీరు వీటిని ఎప్పుడైనా వెళ్ళి చూసి వచ్చారా? ఎందుకు చూడాలి?



**విద్యార్థులకు సూచనలు**

☞ పాఠంలోని బొమ్మలు చూడండి.

☞ పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.

☞ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

తెలంగాణ సంస్కృతికి, చరిత్రకు పేరుపొందిన రాష్ట్రం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ప్రసిద్ధ ఆలయాలు ఉన్నాయి.

ఉమ్మడి తెలుగు రాష్ట్రాన్ని త్రిలింగ దేశం అని పిలిచేవారు. అంటే మూడు లింగాల మధ్య ఉన్న ప్రదేశం అని అర్థం. ఆ మూడు లింగాలున్న స్థలాలలో ఒకటి మన తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరం.

ఈ కాళేశ్వర క్షేత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండల కేంద్రానికి 16 కిలోమీటర్ల దూరంలో ఉంది. గోదావరి, ప్రాణహిత నదులు ప్రవహిస్తూవచ్చి కాళేశ్వరం వద్ద సంగమిస్తాయి. అక్కడే సరస్వతి నది అంతర్వాహినిగా వాటికి కలుస్తుందని చెప్తుతారు. ఈ విధంగా ఒకేచోట మూడు నదులు కలువడాన్ని త్రివేణి సంగమం అంటారు. అందుకే కాళేశ్వరం పవిత్రమైన తీర్థంగా, క్షేత్రంగా ప్రసిద్ధిచెందింది.



కాళేశ్వరంలో ఒకే పానవట్టంపై రెండు శివలింగాలు ఉండటం ప్రత్యేకత. వీటిలో ముక్తీశ్వర లింగం మొదటిది. శివుని ఆజ్ఞతో యముడు ప్రతిష్ఠించిన మరో లింగమే కాళేశ్వరుడు. ముక్తీశ్వర లింగానికి రెండు ముక్కు రంధ్రాలు ఉన్నాయి.

ముక్తీశ్వర లింగం మీద ఎన్ని నీళ్ళుపోసినా అవి బయటకురావు. ఆ లింగంపైన రెండు రంధ్రాలు ఉంటాయి. ఆ రంధ్రాల ద్వారా నీళ్ళు త్రివేణి సంగమంలో కలుస్తాయని ప్రతీతి. ఇక్కడ మొదట కాళేశ్వరుని పూజించి ముక్తీశ్వరుని పూజించాలని చెపుతారు. ఇక్కడ పార్వతి అమ్మవారికి శుభానందాదేవి అని పేరు. అమ్మవారిని దర్శించుకుంటే అన్నీ శుభాలే కలుగుతాయని భక్తుల నమ్మకం. ఇక్కడ మహాశివరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా జరుగుతాయి. స్థానికులతో సహా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గడ్ నుంచి భక్తులు వచ్చి స్వామిని దర్శించుకుంటారు.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

మన దేశంలోని ప్రసిద్ధ సరస్వతీ ఆలయాలలో కాళేశ్వరంలోని ప్రౌఢ (మహా) సరస్వతీ ఆలయం కూడా ఒకటి. ఇక్కడి సూర్యదేవాలయం కూడా చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయానికి పడమటివైపు ఒక కిలోమీటర్ దూరంలో అడవిలో ఆది ముక్తీశ్వర ఆలయం ఉన్నది. ఈ గుడి దగ్గర సహజమైన విభూతిరాళ్ళు దొరుకుతాయి.



తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం సమీపంలోని కన్నేపల్లి అనే ఊరి దగ్గర ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. ఈ ప్రాజెక్టువల్ల నలభైఐదు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.



ఒకవైపు భక్తి, ఇంకొకవైపు సాంకేతిక విజ్ఞానంతో, విహార ప్రాంతంగా విలసిల్లుతున్నది కాళేశ్వరం. కాళేశ్వరం వెళ్ళడానికి కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ నుండి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులను నడుపుతోంది. భక్తినీ, ముక్తినీ, ఆహ్లాదాన్నీ, విజ్ఞానాన్నీ, సాగునీటిని అందించే కాళేశ్వరం మన రాష్ట్రంలో ఉండటం మనకెంతో గర్వకారణం.

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) కాళేశ్వరం క్షేత్రం గురించి సొంతమాటల్లో చెప్పండి.

ఆ) మీకు తెలిసిన ఒక పుణ్యక్షేత్రం గురించి చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) పాఠం చదువండి. కింది విషయాలు ఏ పేరాలో ఉన్నవో వివరాలు పట్టికలో రాయండి.

| విషయం | విషయం ఉన్న పేరా సంఖ్య |
|---|---|
| త్రిలింగదేశమని పిలువడానికిగల కారణం | |
| త్రివేణీ సంగమం | |
| పానవట్టం గురించి | |
| విభూతి రాళ్ళ గురించి | |
| కాళేశ్వరం ప్రాజెక్టు | |

ఆ) కింది పేరా చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను రాయండి.

మన రాష్ట్రంలోని మరొక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ. ఇది రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్నది. ఈ క్షేత్రంలోని దేవుడు శ్రీ రాజరాజేశ్వరస్వామి. అంతే కాకుండా అతిపురాతనమైన భీమేశ్వరాలయం, సమీపంలోనే బద్దిపోచమ్మ గుడి కూడా ఉంది. ఈ క్షేత్రంలో ఇతర మొక్కులతోపాటు, కోడె మొక్కు చెల్లించడం అనేది విశేషంగా భావిస్తారు. దేవాలయ ప్రాంగణంలో 400 ఏళ్ళనాటి మసీదు కూడా ఉంది. మతసామరస్యానికి ఇది ఒక ప్రతీక అని చెప్పుకోవచ్చు.

1) వేములవాడ క్షేత్రంలోని దేవుడు ఎవరు?

______________________________

2) మతసామరస్యానికి ప్రతీకగా నిలిచినది ఏమిటి?

______________________________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

3) ఈ క్షేత్రం ఏ జిల్లాలో ఉన్నది?

4) రాజన్నకు ఎలాంటి మొక్కులు చెల్లిస్తారు?

5) ఇక్కడ ఉన్న ఇతర ఆలయాలు ఏవి?

## III సొంతంగా రాయడం

అ) కాళేశ్వరం క్షేత్రంలోని ప్రత్యేకతలను రాయండి.

ఆ) నదీజలాలు పవిత్రమని తెలుసుకున్నాం కదా! మరి నదీతీరాలకు వెళ్ళినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సొంతమాటలలో రాయండి.

## IV సృజనాత్మకత

అ) గుట్టల పక్కన నదీప్రవాహం, పడవలు, చెట్లు, సూర్యుడు, ఎగిరే పక్షులు, పంటపొలాలు ఉండే విధంగా చిత్రం గీయండి. రంగులు వేసి ఆ చిత్రం గురించి రాయండి.

## V పదజాలం

అ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.

ఉదా: శ్రేష్ఠమైనది = అన్ని దానాలలో కెల్లా విద్యాదానం శ్రేష్ఠమైనది.

1) ఆలయం = ______

2) విశ్వాసం = ______

3) ప్రత్యేకత = ______

4) ప్రతీతి = ______

5) సహజం = ______



SCERT TELANGANA

ఆ) కింది పదాల వరుసలో వేరుగా ఉన్న పదానికి '◯' చుట్టండి.

1) కృష్ణా, తుంగభద్ర, నాగార్జునసాగర్, గోదావరి

2) హైదరాబాదు, నిజామాబాదు, ఆదిలాబాదు, కాళేశ్వరం

3) చెరువు, కుంట, నది, బావి

4) ఆకాశం, నక్షత్రం, చంద్రుడు, భూమి

ఇ) కింద ఇచ్చిన పదం చివరి అక్షరంతో మొదలయ్యే పదాలను రాయండి.

ఉదా: పనస సవరం రంపం ______

______ ______ ______

## VI భాషను గురించి తెలుసుకుందాం

అ) కింద ఇచ్చిన పదాలలో అచ్చులతో మొదలయ్యే పదాలు, హల్లులతో మొదలయ్యే పదాలను వేరుచేసి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఎలుక | పలక | ఉష | తబల | ఆట |
| మడత | ఈక | సవరం | ఓడ | దండ |

| అచ్చులతో వచ్చే పదాలు | హల్లులతో వచ్చే పదాలు |
|---|---|
| ______ | ______ |
| ______ | ______ |
| ______ | ______ |
| ______ | ______ |
| ______ | ______ |

ఆ) కింది పదాలలో ఎక్కడ దీర్ఘాక్షరాలు ఉండాలో గుర్తించండి. వాటిని సరిచేసి రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1) నిరజ | ______ | 6) మెక | ______ |
| 2) పులు | ______ | 7) ముకుడు | ______ |
| 3) చెప | ______ | 8) కకర | ______ |
| 4) దొమ | ______ | 9) విరుడు | ______ |
| 5) కకి | ______ | 10) దరం | ______ |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

**ఇ) కింది పదాలు చదువండి. వీటిలో ఒత్తు అక్షరాలకు '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| మగ్గము | బస్సు | కొయ్య | లక్క | జున్ను |
| ధర్మము | కాళేశ్వరం | ఆహ్లాదం | సర్పము | పొగడ్త |

**ఈ) కింది పదాలను స్పష్టంగా చదువండి. ఒత్తులు ఉన్న అక్షరాలను పలుకండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| శాస్త్రం | రాష్ట్రం | జ్యోత్స్న | ఈర్ష్య | సామర్థ్యం | సత్త్వం |
| స్త్రం | ష్ట్రం | త్స్న | ర్ష్య | ర్థ్య | త్త్వ |

పై అక్షరాలు చూశారు కదా! ఇక్కడ ఒక హల్లుకు రెండు హల్లుల ఒత్తులు చేరాయి.

ఇట్లా ఒక హల్లుకు రెండు ఒత్తులు చేరితే వాటిని "సంశ్లేష" అక్షరాలు అంటారు.

**ఉ) కింది పట్టికలో ఉన్న ద్విత్వ, సంయుక్త, సంశ్లేష అక్షరాల పదాలను గుర్తించి, వేరుచేసి రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కర్మ | ఎద్దు | సున్నం | హస్తం | కర్పూరం |
| స్త్రీ | వర్షం | శాస్త్రం | నల్లి | జ్యోత్స్న |
| సామర్థ్యం | రెప్ప | అత్త | ఈర్ష్య | సూర్యుడు |
| అగస్త్యుడు | దర్శనం | రాట్నం | పచ్చిక | సత్త్వం |
| అస్త్రం | తత్త్వం | వస్త్రం | సంస్కృతం | ఇస్త్రి |

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు | సంశ్లేషాక్షర పదాలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| [redacted] | | |

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

తెలంగాణలోని దర్శనీయ స్థలాల పట్టికను తయారుచేయండి. తరగతి గదిలో ప్రదర్శించండి.

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | పుణ్యక్షేత్రం గురించి చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | పాఠం చదివి వివరాలు పట్టికలో రాయగలను. పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | క్షేత్రంలోని ప్రత్యేకతలను, నదీ ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను రాయగలను. | ఔను / కాదు |
| 4) | చిత్రం గీసి, రంగులు వేసి, దాని గురించి రాయగలను. | ఔను / కాదు |
| 5) | పదాలతో సొంతవాక్యాలు రాయగలను. | ఔను / కాదు |
| 6) | ద్విత్వ, సంయుక్త, సంశ్లేష పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA

### సూక్తి

మనిషికి చదువు, సంస్కారం, సభ్యత నేర్పే 'బడి'
ఎంత కీలకమో, ఆధ్యాత్మికతను, పుణ్యాన్ని
అందించే 'గుడి' అంతే కీలకం.

– స్వామి వివేకానంద


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 5. అమాయకుడు

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- ✿ బొమ్మను చూడండి. ఎవరెవరున్నారు? వాళ్ళు ఏంచేస్తున్నారు?
- ✿ పిల్లలు ఎందుకు నవ్వుతున్నారు?
- ✿ గాడిదపై కూర్చున్న వ్యక్తిని చూస్తుంటే మీకేమనిపిస్తున్నది?



**విద్యార్థులకు సూచనలు**

- ☞ పాఠంలోని బొమ్మలు చూడండి.
- ☞ పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ☞ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

సోము ఉత్త అమాయకుడు. చదువు అబ్బలేదు. తల్లికి సోము గురించే బెంగ. వాడికి కనీసం పనులైనా నేర్పాలనుకున్నది. ఓ రోజు కొడుకును పిలిచింది. “ఇంతకాలం నిన్ను కూర్చోబెట్టి తిండిపెట్టాను. రోజు రోజుకీ నా ఒంట్లో శక్తి తగ్గిపోతోంది. ఏదైనా పనిచేస్తేనే తిండిపెడతాను” అన్నది.

‘అమ్మా! నేను ఇప్పటి నుంచి నిలబడే తింటాలే’ అన్నాడు సోము. కొడుకు అమాయకపు మాటలకు నవ్వుకున్నది. ఈ రోజు నుండి పని చెయ్యాల్సిందే అని పనికి పంపింది.



వడ్ల బస్తాలతో ఆ ఊరి రామయ్య నిలబడ్డాడు. ఎడ్లబండిలోకి బస్తాలను ఎక్కించాలి. ఎవరైనా దొరుకుతారా! అని అటూ ఇటూ చూస్తున్నాడు. ఇంతలో రామయ్యకు సోము కనిపించాడు. ‘ఒరేయ్! సోమూ! గీ బస్తాలు బండ్లో వేస్తావా!’ అని పిలిచాడు. మొత్తం బస్తాలు బండ్లో వేయించుకున్నాడు. ఓ పది రూపాయల నోటు చేతిలో పెట్టాడు. దాన్ని అటూ ఇటూ తిప్పుతూ వదిలేశాడు. అదికాస్తా గాలికి ఎటో ఎగిరిపోయింది. ఇంటికి వచ్చి తల్లికి జరిగిన విషయం చెప్పాడు. ‘ఒరేయ్! అవి డబ్బులురా! ఎవరైనా ఇస్తే జేబులో పెట్టుకొని రావాలి’ అన్నది. సరేనని బుద్ధిగా తల ఊపాడు.



మరుసటి రోజు అలా ఊర్లో తిరగసాగాడు. ఓచోట ముసలవ్వ కట్టెలు విరుస్తూ కనబడింది. దగ్గరకు వెళ్ళి ‘అవ్వా!

SCERT TELANGANA